సొండిపూడి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మందస : రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన కౌశల్ ఆన్ లైన్ క్విజ్ పోటీలలో ఎంపికైన సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాడ. శ్రీజ, భాగ్యలక్ష్మి పాణిగ్రహీ, డొక్కరి. మాధవి, మద్దిల. చరన్, తలగాన. దేవరాజు, మద్ది.శ్రీజ, లను పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుందర్ సాల్మన్ అబి నందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.అప్పారావు, ఎన్.కరుణాకర్, ఎస్.నారాయణరావు, పి.చంద్రశేఖర్. కే.వెంకట రమణ, ఆర్.చంటిబాబు, ఎస్ .విజయ్, వై.తులసీదాస్, బి.జోత్స్న, ఏమ్.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

తగ్గించిన ఆవు పాల సేకరణ ధర పెంచాలి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర - మందస : విశాఖ డైరీ యాజమాన్యం ఆవు పాల సేకరణ ధర పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. మోహనరావు, జీడి రైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ లు డిమాండ్ చేశారు. గురువారం మందసలో మట్ట ధర్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవు పాలు ధర పెంచే విధంగా డిసెంబర్ 2న విశాఖ డైరీ కేంద్ర కార్యాలయం విశాఖపట్నం లో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. విశాఖ డైరీ యాజమాన్యం ఆవు పాలు సేకరణ ధర లీటర్ కు 3 రూపాయల నుండి 4 రూపాయల వరకు తగ్గించి వేసిందని, దీని వలన పాల రైతులు ఒక రోజుకు 20 లక్షల రూపాయలు నష్టపోతున్నారని, ఇప్పటికే రైతుకు పాల ధర గిట్టుబాటు కావడం లేదని, పశువుల దాన, వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. పెరిగిన ఖర్చుల నిష్పత్తిలో పాల సేకరణ ధర పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్న పట్టించుకోని యాజమాన్యం ఉన్న ధర తగ్గించి వేయడం అన్యాయమని అన్నారు. విశాఖ డైరీ కి 7 జిల్లాల నుండి సుమారు 3.5 లక్షల మంది రైతులు 9 లక్షల లీటర్ల పాలు పోస్తున్నారు పాల రైతుల కష్టంతో అభివృద్ధి చెందిన విశాఖ డైరీ కి వేలకోట్ల రూపాయలు ఆస్తులు సమకూరాయి. మార్కెట్లో మంచి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. అయినప్పటికీ అభివృద్ధిలో వచ్చిన మిగులు రైతులకు దక్కకుండా దారి మళ్లిస్తూ భారాలు మాత్రం రైతులపై వేస్తున్నారని వారు అన్నారు. ఆవు పాలు 3.5 శాతం వెన్న ఉన్న పాలకు రైతులకు 34 రూపాయలు చెల్లిస్తున్నారని అవే పాలు వెన్న శాతం తగ్గించి మార్కెట్లో 54 రూపాయలకు, గేదె పాలు 5.5 శాతం వెన్నకు 38 రూపాయలు రైతులకు చెల్లించి మార్కెట్లో 64 రూపాయలకు అమ్ముతున్నారని వారన్నారు. సేకరణ ధర అమ్మకపు ధరకు వ్యత్యాసం లీటర్ వద్ద 20 నుండి 24 రూపాయలు ఉన్నదని నిర్వహణ ఖర్చులు 10 రూపాయలు తీసివేసిన 14 రూపాయలు మిగులుతుందన్నారు. అందులో రైతులకు పది రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. డైరీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని, డైరీని 1964 సహకార చట్టం పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలు పాల రైతులకు ప్రోత్సాహకంగా ఇస్తున్నట్టు లీటర్ కు 5 రూపాయలు మన ప్రభుత్వం కూడా చెల్లించాలని వారు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 2న విశాఖపట్నంలో డైరీ కేంద్రం వద్ద జరుగే ధర్నాలో పాల రైతులందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం గణపతి, గుర్నాథ్, భావన్న, తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కుల కోసం పోరాడుతాం

ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట సమితి

విశాలాంధ్ర - మందస : ఉద్దాన తీర ప్రాంతంలో ఎయిర్ పోర్టు వద్దు..తమ భూములే ముద్దు.. అనే నిదానముతో మందస మండలం రాంపురం, మీల గంగువాడ, తెలగ గంగువాడ గ్రామాల ప్రజలు బుధవారం రాత్రి సన్నాహక సమావేశ నిర్వహించారు. ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట సమితి, తీర ప్రాంత భూ పరిరక్షణ కమిటీల అధ్రహంలో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ డిసెంబర్ 1 ఆదివారం నాడు ఎయిర్ పోర్ట్ భూములు పేరుతో నష్టపోతున్న రైతులంతా ఏకమై భారీ బహిరంగ సభకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్దాన ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ పేరుతో సుమారు పద్నాలుగు వందల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయ త్నిస్తున్న ప్రభుత్వ పెద్దలు ఈ విషయమై పునరాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొమర వాసు, సర్పంచ్ పుట్టి ధర్మారావు, తా మాడ తుంబనాథం, దున్న రామారావు, బత్తిని లక్ష్మణ్, చిత్ర గున్నయ్య, చిత్త కూర్మారావు, మర్ల సంతోష్, సాలిన ఉమాపతి, గుంటు రమేష్ పాల్గొన్నారు.

పలాసలో భారీ అగ్నిప్రమాదం

జాస్మిన్ బట్టల షాప్ లో పట్టు వస్త్రాలు దగ్ధం.. కోట్లాది రూపాయల ఆస్థి నష్టం

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కె.టి.రోడ్ లో గల జాస్మిన్ బట్టల షాపులో గురు వారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షట్టర్లు వేసి ఉన్న బట్టల షాపు నుంచి దట్టమైన పొగలతో మంటలు వ్యాపించడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని షట్టర్లు పగులగొట్టి మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమంచారు. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వలన జరిగిందని భావిస్తున్నారు. షాప్ లో ఉన్న పట్టు వస్త్రాలు పూర్తిగా కాలిపోవడంతో కోట్లాది రూపాయిల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొంటున్నారు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు షాప్ వద్దకు చేరుకొని బాధితులను పరామర్శించి అగ్ని ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా కేటీ రోడ్డు విస్తరణ పనులు జరిగిన తర్వాత షాపులకు లక్షలాది రూపాయలు చెల్లిస్తూ కార్పొరేట్ సంస్థలకు చెందిన ఎస్.ఆర్ షాపింగ్ మాల్, లక్కీ షాపింగ్ మాల్, బి ఎస్ ఆర్ షాపింగ్ మాల్, స్టైల్ బజార్, ప్రస్తుతం అగ్ని ప్రమాదానికి గురైన జాస్మిన్ పట్టు వస్త్రాల షాపులతో పాటు మరి కొన్ని షాపులు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించేందుకు కొనుగోలు దారులను ఆకర్షించేందుకు చీకటి పడుతున్న సమయంలో రంగురంగుల దీపాలంకరణతో జిగేల్ మనిపిస్తున్నారు. షాప్ ల ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్లను ఇష్టారాజ్యంగా కలపడంతో అప్పుడప్పుడు షార్ట్ సర్క్యూట్ లు ఏర్పడడం సంభవిస్తుంటుంది. ఈ సమయంలో నిర్వాహకులు షాపుల్లో ఉండకపోవడంతో పెద్ద ప్రమాదాలు జరుగుతుంటాయి. అయితే ఈ విషయంలో నిర్వాహకులు ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని కొన్ని షాపులో ఎదుట పార్కింగ్ సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయి. షాపులకు సరుకు వచ్చే సమయంలో కేటీ రోడ్డుపైనే వాహనాన్ని నిలిపి సరుకులను దించే సమయంలో అప్పుడప్పుడు ట్రాఫిక్ జామ్ కూడా అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకుని భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అమ్మవారిని దర్శించుకున్న విప్ అశోక్

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని తుంగానపుట్టుగ లో వెలసి ఉన్న ఆసిరి పోలమ్మ అమ్మ వారి దేవాలయం ను ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాలం అశోక్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

29న చలో శ్రీకాకుళం విజయవంతం చేయండి

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ శ్రీకాకుళంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 29న శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వ హిస్తున్న భారీ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు పిలుపు నిచ్చారు. జిల్లాలో ఉన్న మాలలు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్ జీఓ హోంలో గురువారం ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కల్లేపల్లి రాంగోపాల్, కన్వీనర్ తైక్వాండో శ్రీను, కో కన్వీనర్ కంఠ వేణు లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం ఎస్సీలను వర్గీకరించేందుకు ప్రభుత్వాలు ఉత్సాహాన్ని చూపిస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా మేధావులు గొంతెత్తుతున్నా ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణ కారణంగా మాలలకి అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలో కూడా ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే ఈ నెల 29న శ్రీకాకుళం వేదికగా ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా భారీ ర్యాలీ, బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్ నుంచి పాతబస్టాండ్, కిన్నెర జంక్షన్ ,జడ్పీ జంక్షన్ ,సంతోషిమాత కోవెల జంక్షన్‌ల మీదుగా ఆర్ అండ్ బి బంగ్లా వద్ద గల డచ్ బిల్డింగ్ వరకూ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లుగా వివరించారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో దళిత మేధావులతో పాటు ఉద్యోగులు,ఉపాధ్యాయులు ,కార్మికులు,మహిళలు,యువకులు ఇలా అన్ని వర్గాల వారు హాజరవుతున్నారని తెలియజేసారు. జిల్లా నలుమూలల నుంచి మాలలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనలను తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ తర్వాతనే డిఎస్సీ నియామకాలు జరుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారని, అలా చేస్తే మాలలు తీవ్రంగా నష్టపోతారన్నారు. డిఎస్సీ నియామకాలు తక్షణం పూర్తి చేయాలని కోరారు. మాలలను ఎన్ డిఏ ప్రభుత్వం మోసం చేస్తే భవిష్యత్ లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో రాయి వేణుగోపాల్, సాకేటి నాగరాజు, సింకు రమణ,దేబారిక రాజు, పెయ్యిల చంటి,అబ్బాస్, పంకు మురళీ, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదులో జిల్లాలో పాతపట్నం మొదటి స్థానం

మొత్తం 45216 మంది పసుపు సైన్యం

ఎమ్మెల్యేను కలుపుకొని ముగ్గురు పార్టీ శాశ్వత సభ్యులు

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదులో 2024 - 2025 కు సంబంధించి పాతపట్నం నియోజకవర్గం ప్రాథమిక సమాచారం మెరకు జిల్లాలో మొదటి స్థానంలో ఉంది నియోజిక వర్గంలో మొత్తం 45216 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు ఇందులో 26615 మంది కొత్తగా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు 18601 మంది తమపార్టీ పాతసభ్యత్వాలను పున రుద్ధ రించుక్కున్నారు. ఇక మండలాలు వారీగా టీడీపీ సభ్యత్వవివరాలు ఇలా ఉన్నాయి పాతపట్నం మండలం 13098 మంది , మెలియాపుట్టి మండలం 9835 మంది, కొత్తూరు మండలం 8986 మంది, ఎల్. ఎన్.పేట మండలం 6561 మంది, హిరమండలం మండలం 6461 మంది టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ సంస్థ లక్ష్యమని ఉద్దానం అభ్యు దయ సేవా సమితి అధ్యక్షులు తామాడ.లక్ష్మణ రావు అన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం నౌపడా గ్రామానికి చెందిన కంబాల ముకుంద రెడ్డికి రూ.పది వేలు ఆర్థిక సాయం అందించారు. గతంలో కిడ్నీ మార్పిడి చికిత్స జరిగింది. ఇటీవలే ముకుంద రెడ్డి కాళ్ళు కు మళ్ళీ ఇన్ఫెక్షన్ సోకింది. విశాఖపట్నంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యం కోసం రూ. 6 లక్షలు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు చెబుతున్నారు.ముకుంద రెడ్డి నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం తండ్రి ఇటీవలే మరణించడం అక్క వికలాంగురాలు కావడం, తల్లి కిడ్నీ దానం జేయడంతో ఎటువంటి ఉపాధి పనులు చేయలేని దుస్థితిలో కుటుంబ సభ్యులు ఉన్నారు.ఇది తెలుసుకున్న సొసైటీ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు మండల మహేష్,మండల నీలయ్య,చింత మోహన్ రావు తామాడ నాగేశ్వరావు గొండి రవి,దండుపాటి పవన్ కుమార్,చింత శ్రీను,కొంకి మోహిని, బై ఊర్వశి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని జంతువు దాడిలో ఆవు మృతి

పులిగా అనుమానిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం హనుమంతు నాయుడుపేట పంచాయితీ పెద్దకేశ నాయుడుపేట గ్రామంలో భద్రాచలం.శాంతమూర్తికి చెందిన ఆవును గుర్తుతెలియని జంతువు దాడిలో గురువారం మృతి చెందింది. మృతి చెందిన ఆవు మెడ పై గాయాలు, ఘటనా స్థలంలో గుర్తుతెలియని జంతువుల పాదముద్రలు గుర్తించిన బాధితులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అటవీశాఖ అధికారులు, స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జంతువు యొక్క పాదముద్రలను గుర్తించి 14 ఇంచీల పొడవుతో వాటి యొక్క వివరాలు నమోదు చేశారు. పొడవు ముద్రలు బట్టి పెద్దపులిని పోలి ఉండడంతో మగపులి అయి ఉంటుందని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని పరిసర ప్రాంత ప్రజలను కోరారు. తాసిల్దార్ ఆర్. రమేష్ కుమార్ కు సమాచారం అందించి పరిసర ప్రాంత గ్రామాల్లో దండోరా వేయించాలని ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఫారెస్ట్ రేంజర్ జి.జగదీశ్వర్, నౌపడ ఎస్ఐ నారాయణస్వామి, ఏసిఎఫ్ ఏవి నాగేంద్ర ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జనప్రియ, ఎఫ్ఎస్ఓ నరేంద్ర ,వెటర్నరీ డాక్టర్ అప్పలసూరి రెవెన్యూ, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

విశ్వశాంతి ఇస్కఫ్ ఆశయం

అరసం జిల్లా అధ్యక్షుడు నల్లి ధర్మారావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) విశ్వశాంతి ప్రధాన ఆశయంగా పనిచేస్తున్న చారిత్రాత్మక సంస్థ అని ప్రముఖ రచయిత, కవి నల్లి ధర్మారావు చెప్పారు. గురువారం ఉదయం స్థానిక విశాలాంధ్ర భవన్ లో సంస్థ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంచనంగా ఆయన ప్రారంభించారు. 1941లో ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ పేరుతో మహాత్మా గాంధీ, నెహ్రూ, సరోజినీ నాయుడు వంటి ప్రముఖుల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ సంస్థ, 1952లో ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘంగా (ఇస్కస్) గా మారిందన్నారు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత, భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘంగా (ఇస్కఫ్) గా మారిందని వివరించారు. జస్టిస్ వి ఆర్ కృష్ణయ్యర్, జస్టిస్ జీవన్ రెడ్డి వంటి ప్రముఖులు జాతీయ అధ్యక్షులుగా వ్యవహరించి ఈ సంస్థను దేశమంతా వ్యాపింప చేశారని చెప్పారు. సమకాలీన ఆర్థిక సంక్షోభం, యుద్ధోన్మాదం, మానవ హక్కుల ఉల్లంఘన, పర్యావరణ కాలుష్యం, ఉగ్రవాదం వంటి వాటికి వ్యతిరేకంగా సమాజాన్ని చైతన్య పరచడం,ఇరుగుపొరుగు దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను పెంపొం దించడం వంటి ఆశయాలతో, అంతిమంగా విశ్వ శాంతి ప్రధాన ఆశయంగా పనిచేస్తుందన్నారు. ఈ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం ప్రతి ఒక్కరూ గౌరవంగా భావించాలని ధర్మారావు కోరారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎం వి మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి వి. నాగభూషణ్ గౌరవ అధ్యక్షులు బుడుమూరు శ్రీరామ్మూర్తి. సహాయ కార్యదర్శి చౌదరి సత్యనారాయణ ఆర్గనైజేషన్ సెక్రెటరీ రాజు ఉపాధ్యక్షుడు శ్రీరామ్మూర్తి మహమ్మద్ తాజ్ తదితరులు ఉన్నారు.

ఎస్ఐని కలసిన ఆర్‌టీఐ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర - కవిటి : కవిటి ఎస్ఐగా విధుల్లో చేరిన రవివర్మను ఆర్‌టీఐ కమిటీ సభ్యులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవివర్మను ఆర్టిఐ కమిటీ అధ్యక్షులు ఖాళీ, ఉపాధ్యక్షులు దేవరాజు, సెక్రటరీ విశ్వేష్ పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ సభ్యులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు తెలపాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబార్స్ మెంట్, భోజన ఖర్చులు, వసతి గృహాల్లో సమస్యలు, తదితర వాటిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, తదితర వాటిపై వివరించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు పై వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలు, తదితర వాటిపై వివరించారు. మందస ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఖాళీగా ఉండడం పై కలెక్టర్ ఆరా తీశారు. వసతి భవనం చాలడం లేదని వార్డెన్ చెప్పగా కొత్త భవనానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మందసలో బిసి హాస్టళ్ కు ప్రభుత్వ భవనం ఉందని అందులో తక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలో ఉన్న విద్యార్థులను వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి భవనంలోకి మార్చి ఇరు విద్యార్థులను ఆశ్రమ పాఠశాల విద్యార్థులుతో కలపాలని బిసి సంక్షేమ అధికారి అనూరాధ చెప్పగా అలా కలపొచ్చని ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు కలెక్టర్ కు వివరించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఇతర కులాలు ఉండొచ్చా లేదా అడుగగా ఉండొచ్చని ఎటిడబ్ల్యూఓ చెప్పారు. నాడు-నేడులో మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎటిడబ్ల్యూఓ చెప్పారు. ఆ నిధులతో కొన్ని మరమ్మతులు చేపట్టినట్లు ఎటిడబ్ల్యూఓ కలెక్టర్ కు వివరించారు. హాస్టళ్లల్స్ ఉన్న ఒక్కో విద్యార్థికి ఎంత వస్తుందని కలెక్టర్ అడుగగా 1600 వందల రూపాయలు వస్తుందని, ఆ నిధులుతో ఏమి పెడుతున్నారని అడుగగా విద్యార్థులకు పెట్టే మెనూపై వివరించారు. కమాటీ, కుక్కు, వాచ్ మన్ 203 రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఎటిడబ్ల్యూఓ చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ మాట్లాడుతూ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కూల్స్ పై కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ వసతి గృహాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ప్రతిపాదనలు చూస్తానని కలెక్టర్ తెలిపారు. అవసరం ఉన్న చోట తుఫాను కేంద్రాలను వినియోగించవచ్చని హాస్టల్స్ లేదా స్కూల్స్ కు వాడుతారో అవసరానికి అనుగుణంగా వాడాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి వసతి భవనాలు మరమ్మతులకు జిల్లా కలెక్టర్ నిధులు నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేశారని, మరమ్మతులు చేపట్టడమైనదని డిడి వివరించారు. నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. హాస్టల్ వద్ద సైకిల్ షెడ్ కావాలని డిడి చెప్పగా అక్కడిక్కడే మంజూరు చేశారు. వసతి గృహాల్లో మరమ్మతులు పై వార్డెన్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చిన్న చిన్న మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. అంతకంటే ఎక్కువ నిధులు అవసరం అనుకుంటే ప్రతిపాదనలు డిడికి పంపాలని తెలిపారు. ఓఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఔట్ సోర్సింగ్ పై పోస్టులు నియామకానికి అనుమతి కావాలని బిసి సంక్షేమ అధికారి చెప్పగా లెటర్ పంపాలని ఆయన తెలిపారు. హాస్టళ్లల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. వసతి భవనాలు సగం నిర్మాణంలో ఉన్న వివరాలను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో స్కాలర్షిప్ లు పొందేందుకు డిగ్రీ, పాలిటెక్నికల్, పిజి, ఇంజనీరింగ్ కళాశాలల్లో అర్హులైన 50948 ఎస్సీ, ఎస్టీ, బిసి, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ విద్యార్థులు ఉండగా ఇందులో ఫ్రెష్ 13740, రెన్యూవల్స్-37208 ఉన్నట్లు చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ ఫుల్ అయి బయటకు లీకేజీలు ఉన్నాయని వార్డెన్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా డిపిఓతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. శానిటేషన్, సెప్టిక్, డ్రైనేజీ సమస్యలు పై హాస్టల్ వార్డెన్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్య పై దృష్టి సారిస్తామన్నారు. ఈ సమావేశంలో వెనుకబడి తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, సహాయ సంక్షేమ అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

పెదపాడులో అభివృద్ధి పరుగులు పెట్టిస్తా...!

పెదపాడులో ఆకస్మికంగా పర్యటించి, ప్రజలతో మమేకమైన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం నియోజకవర్గంలో మేజర్ పంచాయతీ అయిన పెదపాడును గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, త్వరలోనే పెదపాడులో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం మండలంలోని పెదపాడు గ్రామం మొత్తం గురువారం ఉదయం మున్సిపల్ అధికారులతో కలసి విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా పెదపాడులో ఎటువంటి అభివృద్ధి పనులకు నోచుకోక దయనీయమైన పరిస్థితి నెలకొందన్నారు. కనీస మౌళిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టక పోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. త్వరలోనే డ్రైన్లు, తాగునీటి ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలో డ్రైన్లు, స్మశానవాటికలు నిర్మాణం చేపడతామని, ఆయా నిర్మాణ పనులకు సంబంధించి సమగ్రంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి ముక్తకంఠంతో అంగీకారం తెలపడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పథకమైన ఇంటింటికీ కొళాయిని కూడా ప్రజలకు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తెచ్చి పనులు చేయిస్తామని హామీనిచ్చారు. గ్రామంలో రూ.24 కోట్లతో మంచినీటి ప్రాజెక్టును ప్రారంభించి తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. రానున్న ఏడాదిన్నర సమయంలో గ్రామంలో పూర్తిస్థాయిలో మౌళిక సౌకర్యాలు కల్పించి గ్రామాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తామని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పివివిడి ప్రసాదరావు, హెల్త్ ఆఫీసర్, ఇతర మున్సిపల్ అధికారులు, కూటమి ప్రభుత్వ నేతలు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని జాడుపూడి ఆర్ఎస్ గ్రామంలో సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను కూటమి నాయకులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూమిపూజ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నెలకొన్న రోడ్డు సమస్యను పరిష్కారం లభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో రహదారుల రూపురేఖలు మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ కుమార్ పట్నాయక్, కూటమి నాయకులు మృత్యుంజయ పట్నాయక్, జెడ్ ఆర్ యుసిసి మెంబర్ శ్రీనివాస్ రౌలో, వాసుదేవ్ రౌలో, మణి చంద్ర ప్రకాష్, రఘుపాత్రని శ్రీనివాస రావు, కూటమి నాయకులు, ఆర్ బెలగాం, జాడుపూడి ఆర్ఎస్, బసవకొత్తూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలందరికీ పక్కా గృహాలు : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం : పేదలందరికీ అన్ని వసతులతో కూడిన పక్కా గృహాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పాతపట్నంనియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు పేర్కొన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండి,ఇప్పటి వరకు గృహం లేని వారంతా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలనలు చేయాలని సూచించారు.గతంలో తెదేపా హయాంలో మంజూరైన గృహాల గురించి మాట్లాడారు. ఎటువంటి విమర్శలకు తావీ యకుండా గృహ నిర్మాణాలు జరగాలని ఆదేశించారు. సమావేశంలో ఈఈ వి. నర్సింగరావు, ఐదు మండల ఏఈలు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు శ్రీకాకుళం జిల్లాలో ఈ క్రింది తెలుపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
సంప్రదించవలసిన నెం :
సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్
7569642555

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం : పలాస ఆర్డీఓ జి.వెంకటేష్

విశాలాంధ్ర - పలాస : ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే నేరమని పలాస ఆర్డిఓ జి.వెంకటేష్ అన్నారు. గురువారం ఆర్డిఓ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ మల్టీ లెవెల్ అప్రోవేటెడ్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జి.వెంకటేష్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమని ప్రభుత్వ ఆదేశాలు నిబంధనలకు లోబడి స్కానింగ్ సెంటర్లు నడవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి డాక్టర్ తాడేల. శ్రీకాంత్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ లకు వచ్చే ప్రతి గర్భిణీ పేరును విధిగా నమోదు చేసి దానితో పాటు వారి చిరునామా కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సూర్య కళ, డీఈఎంఓ వెంకటేశ్వర్లు, డీపీఎంఓ వాన సురేష్, పలాస ఏపీ ఎన్జీవో అధ్యక్షులు బోనేల గోపాల్, డాక్టర్ మల్లేశ్వరరావు, డాక్టర్. విజయకుమార్, డాక్టర్ దంతం భీమారావు, డాక్టర్ మంజుల, డాక్టర్ గాయత్రి, డాక్టర్ మౌనిక, డాక్టర్ శృతి, న్యాయవాది ఉషారాణి, ఆర్డీవో ఆఫీస్ సిబ్బంది మరియు ఎన్జీవో సంఘాలు పాల్గొన్నారు.

కరాపాడు టోల్ గేట్ ఎత్తివేయాలి

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కారాపాడు గ్రామము వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను ఎత్తివేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు, ప్రతినిధులు, నాలుగు మండలాల డ్రైవర్స్ యూనియన్ల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జాతీయ రహదారుల సమస్త ప్రాజెక్టు డైరెక్టర్ ను బరంపురంలో కలసి వినతి పత్రం అందజేశారు.ఆ వివ రాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, అధ్యక్షులు హమీరుల్లా బేగ్,బిసి సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ న్యాయ సలహాదారు చౌదరి లక్ష్మణరావు,బిసి మహిళా విభాగం అధ్యక్షురాలు బద్రి సీతమ్మ యాదవ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.కనీస నిబంధనలు పాటించకుండా కరాపాడు వద్ద టోల్గేట్ ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు.60 కిలోమీటర్ల దూరంలో టోల్గేట్ ఏర్పాటు చేయవలసి ఉండగా లక్ష్మీపురం నుండి కారాపాడు వద్ద ఏర్పాటుచేసిన టోల్గేట్ కు 47 కిలో మీటర్లు దూరం మాత్రమే ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదాయం కోసమే కనీస నిబంధనలు పాటించలేదన్నారు. ప్రజల నుంచి ప్రభుత్వం అడ్డగోలుగా టోల్ ఫీజు వసూలు చేస్తుంది అనడానికి కారాపాడు టోల్గేట్ ఒక ఉదాహరణగా మిగిలిపోతుందని అన్నారు.ఈ టోల్గేట్ ను తక్షణమే తొలగించకపోతే న్యాయ పోరాటం చేస్తామన్నారు. స్థానికులకు కూడా 20 కిలోమీటర్ల దూరం నిబంధన పాటించి పాసులు మంజూరు చేయడం లేదని వారు తెలిపారు.ఈ విషయాలపై ఇంతవరకు జాతీయ రహదారుల అధికారుల నుంచి ఎటువంటి సమాధానము రాలేదన్నారు.

కాశీబుగ్గలో దొంగల హల్ చల్

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కాశీబుగ్గలో బుధవారం రాత్రి దొంగలు రెచ్చిపోయారు.తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తు హల్ చల్ చేసిన దుండగులు చోరీకి తెగబడ్డారు.అయ్యప్ప స్వామి టెంపుల్ వీధిలో పలాస విద్యుత్తు లైన్ మెన్ తుంగాన. ప్రభాకర్ ఇంటి తాళాలు పగలగొట్టిన దుండగులు లోపలికి చొరబడ్డారు. బీరువా తాళాలు తెరిచి బీరువా సొరగులో రూ.1.50 లక్షల నగదు,10 తులాల బంగారం,10 తులాల వెండి ఆభరణాలు అపహరించారని బాధితులు తెలిపారు.అయితే విద్యుత్ లైన్ మాన్ ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ, శని సింగినపూర్ పుణ్యక్షేత్రాలకు వెళ్లినట్లు సమాచారం.ఇంటి తాళాలు పగలగొట్టబడి ఉండటాన్ని చూసిన లైన్ మెన్ బంధువులు షాక్ కు గురయ్యారు.ఈ విషయమై పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.శ్రీకాకుళం నుంచి క్లూస్ టీం బృందాలను రప్పించి వేలి ముద్రలతో పాటు వివరాలు సేకరిస్తున్నారు.కాశీబుగ్గ డిఎస్పీ వెంకట అప్పారావు, సిఐ మోహనరావు లు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు.లైన్ మెన్ బంధువులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గూడ్స్ రైలులో మంటలు

విశాలాంధ్ర - పలాస : పలాస రైల్వే స్టేషన్ లో గురువారం వేకువన గూడ్స్ రైలులో అగ్ని ప్రమాదం సంభవించింది. భువనేశ్వర్ నుంచి విశాఖ పట్నం వైపు వెళ్తున్న గూడ్స్ రైలులో బరంపురం సమీపంలో మంటలు చెలరేగాయి. దీనిని గమనించిన రైలు లోకో పైలట్ పలాసలో స్టేషన్ లో రైలు నిలిపి వేశారు.గూడ్స్ రైలులో మంటలు వ్యాపించాయన్న సమాచారం అందుకున్న రైల్వే ఇంజనీరింగ్ అధికారులు కాశీబుగ్గ అగ్నిమాపక సిబ్బంది సమాచారమిచ్చారు.గూడ్స్ రైలు పై భాగంలో ఉన్న రైల్వే హైటెన్షన్ విద్యుత్ వైర్ల సరఫరా నిలిపివేశారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ అగ్నిమాపక ఎస్ ఐ సోమేశ్వర రావు ఆధ్వర్యంలో సిబ్బంది హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బొగ్గుతో ఉన్న వ్యాగన్ కు నిప్పు అంటుకోవడంతో 10 శాతం బొగ్గు కాలిపోయింది. అనంతరం గూడ్స్ రైలు విశాఖ వైపు వెళ్లిపోయింది. గూడ్స్ రైలులో అగ్నిప్రమాదం జరగడం పట్ల రైల్వే ఇంటెలిజెన్స్ అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగిందా..? సంఘ విద్రోహశక్తుల ప్రమేయం ఏమైనా ఉందా..? అనే కోణాల్లో దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక రైల్వే అధికారులు తెలిపారు.

నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పలాస : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్లల్లో ఉపాధి శిక్షణ కోర్సులకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా పలాస నియోజకవర్గ హబ్ పరిధిలో డాక్టర్. వి.కణితీస్. ప్రభుత్వ ఐటీఐలో అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్స్ ను ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పైల జవహర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి. సాయి కుమార్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఆ పైన ఉత్తీర్ణత విద్యార్హత కలిగి 18-35 ఏళ్ల లోపు వయసున్న స్త్రీలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల తో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారు. ఆశక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికేట్స్, ఆధార్ జెరాక్స్ మరియు 2 పాస్ ఫోటోలతో హాజరు కావాలని, మరిన్ని వివరాల కోసం హబ్ కోఆర్డినేటర్ ఆర్ సోమేశ్వరరావు 6301046329 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఉపాధి నిధులతో గ్రామీణ రహదారుల అనుసంధానం

విశాలాంధ్ర - పోలాకి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామీణ ప్రాంత రహదారులను అనుసంధానించే ప్రక్రియతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సిసి రహదారుల నిర్మాణాన్ని శరవేగంగా చేపడుతున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకర్ రావు అన్నారు. గురువారం పోలాకి మండలం గొల్లలవలస గ్రామంలో జరుగుతున్న తారు రోడ్డు పనులను పిడి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మెటీరియల్ కాంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని నాణ్యతతో పనులు జరిగేలా చూడాలన్నారు. పూర్తయిన పనులు మరియు పార్ట్ బిల్లులను ఎప్పటికప్పుడు మండల స్థాయిలో అప్లోడ్ చేసి సదరు సమాచారాన్ని జిల్లా కేంద్రానికి తెలియజేయాలని పేర్కొన్నారు. ఇంకా ప్రారంభం కానీ మెటీరియల్ పనులను కాంట్రాక్టర్లతో మాట్లాడి సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంపలాం గ్రామంలో గోకులం పనులు జరుగుతున్న తీరును పిడి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిడివెంటర్ ఏపీఓ రమణ, ఇసి మునీంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారాతో ఒకరు అరెస్ట్

విశాలాంధ్ర - సోంపేట : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దాడుల్లో 200 ప్యాకెట్ల నాటుసారాతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కె.బేబీ తెలిపారు. అలాగే నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి బెల్లాన్ని నాటుసారా తయారీ దారులకు విక్రయిస్తూ కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు మందస గ్రామంలో బెల్లం వ్యాపారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. గతంలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో అరెస్ట్ అయిన 15 మందిని సోంపేట, కంచిలి, మందస మండలాల మెజిస్ట్రేట్ వద్ద హాజరు పర్చి బైండోవర్ చేసినట్లుగా తెలిపారు.

చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవనం కొరకు వినతి

విశాలాంధ్ర - కవిటి : చాత్తాద శ్రీవైష్ణవ సంఘ భవనం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఇచ్ఛాపురం నియోజక వర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ ను చాత్తాద శ్రీవైష్ణవ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ పురుషోత్తమ నారాయణస్వామి, గౌరవ అధ్యక్షులు యతిరాజ్యం బాలగోపాలరావు తోపాటు సంఘ సభ్యులు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న తమ సామాజిక వర్గానికి నియోజకవర్గ పరిధిలో సంఘ భవనం కొరకు స్థలాన్ని కేటాయించి నిధులు మంజూరు చేసి భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ శ్రీ పురుషోత్తం శ్యాంసుందర్, శ్రీరంగం వరప్రసాద్, కోశాధికారి శివకృష్ణ, ఉప కోశాధికారి ఋషి, అర్చక కమిటీ సభ్యులు మార్యూరు చిరంజీవి, ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

15 మంది ముద్దాయిలపై బైండోవర్

విశాలాంధ్ర - మందస : వివిధ ఎక్సైజ్ నేరాలలో అరెస్ట్ అయిన 15 మంది ముద్దాయిలను కంచిలి, మందస మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో గురువారం బైండోవర్ చేయించినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ కె.బేబీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటు సారా తయారు చేసే ముద్దాయిలకు ముడి బెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. మందస గ్రామానికి చెందిన బెల్లం వ్యాపారులకు నోటీసులిచ్చారు. నాటు సారా తయారీ, క్రయవిక్రయాలు నేరమని అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

పలాసలో అలరించిన క్రీడా పోటీలు

విశాలాంధ్ర - పలాస : పలాస ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జరిగిన మండల స్థాయి గ్రిగ్స్ క్వాలిఫైయింగ్ పోటీలు అలరించాయి. సీనియర్ బాలుర విభాగంలో కబడ్డీ క్రీడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాశీబుగ్గ మరియు శ్రీ చైతన్య, బాలికల విభాగంలో ఖోఖోలో ఎంజెపి పలాస, చిన్నబడాం, జూనియర్ విభాగంలో బాలురలో కబడ్డీ లో బొడ్డపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలాస బాలికల ఖోఖో విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పలాస ఎంజెపి పలాస గ్రిగ్స్ కు అర్హత సాధించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.దాశరధి, కౌన్సిలర్ ప్రతినిధి జె.మల్లేశ్వరరావు విద్యా కమిటీ చైర్మన్ కె.తాతయ్య వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకర్రావు, ఆర్.శ్రీనివాసరావు, సిహెచ్.పద్మలోచన, వై.కే. హరినాథ్,ఎస్ రామారావు,టి.గణేష్, సిహెచ్ రాంజీ, డి.సంతోష్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ ఎచ్చెర్ల మండల హెడ్‌క్వార్టర్స్ ఫీడర్, ఎచ్చెర్ల, అనమిత్ర టౌన్షిప్, ఎస్ఎంపురం పాఠశాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పి. యోగీశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ నిరంతర సరఫరాలో భాగంగా తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు విద్యుత్ సరఫరాను ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్పీ దృష్టికి జర్నలిస్టులపై అక్రమ కేసులు.. తీర్మానించిన అత్యవసర సమావేశం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జర్నలిస్టులపై ఇటీవల వివిధ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని జిల్లా జర్నలిస్టు సంఘాల అత్యవసర సమావేశం తీవ్రంగా ఖండించింది. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సిహెచ్ జగదీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రధాన యూనియన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న మధ్య తరహా వార్తాపత్రికల సంఘం జిల్లా కార్యవర్గాలు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. పలాస-కాశీబుగ్గ, టెక్కలి మరికొన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల గురించి చర్చ జరిగింది. ఆ కేసుల్లో బాధితులైన జర్నలిస్టులు తమ ఇబ్బందులను వివరించారు. పలాస లోని అన్నా క్యాంటీన్ నిర్వాహకుడు, అక్కడ జరిగిన ఒక సంఘటనతో సంబంధం లేని జర్నలిస్టులను ఇరికిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆ ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. క్యాంటీన్ పై ఒక పత్రికలో వార్త వస్తే, ఇతర పత్రికల్లో వార్త కూడా రాయని జర్నలిస్టులపై కేసు నమోదు చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలాస డిఎస్పి దృష్టికి, గ్రీవెన్స్ డే నాడు ఎస్పీకి వాస్తవాలను వివరించినట్టు తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ లో అట్రాసిటీ సెక్షన్ తోపాటు నాన్ బెయిల్ బుల్ సెక్షన్లు కూడా వేశారని, ఇది రాజకీయ దురుద్దేశం, వ్యక్తిగత ద్వేషాలతో కొందరు ప్రేరేపించడం వల్ల నమోదైన కేసుగా వారు అనుమానం వ్యక్తం చేశారు. 2022లో జనసేన కార్యాలయం పై జరిగిన దాడి కేసును తిరగదోడి, ఆనాడు ఒక పత్రికలో పనిచేసిన జర్నలిస్టును 21వ నిందితునిగా చేర్చి, తాజాగా కేసును దర్యాప్తు చేస్తున్నారని ఆ ప్రాంతీయ ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. చానళ్లకు, యూట్యూబ్ ఛానెళ్లు కు ఇష్టానుసారం ఇంటర్వ్యూలు ఇచ్చిన వైసీపీ నాయకురాలు దివ్వల మాధురి, ఒక ప్రముఖ ఛానల్ జర్నలిస్టులతో పాటు ఒక యూట్యూబ్ ఛానల్ పై తప్పుడు ఫిర్యాదు ఇచ్చారని, దాన్ని కూడా పోలీసులు కేసుగా నమోదు చేశారని వివరించారు. శ్రీకాకుళంలో నమోదైన కేసులు కూడా చర్చకు వచ్చాయి. కొన్ని కేసులు వెనక వ్యక్తిగత కక్షలతో కొందరు జర్నలిస్టుల పాత్ర కూడా ఉందని చాలామంది ప్రతినిధులు విమర్శించారు. ఆరోపణలను సమగ్రంగా విచారించి, వ్యక్తుల వత్తిళ్లకు తలగకుండా ఫిర్యాదు అందిన తర్వాత పోలీసులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేస్తే బాగుండేదని సమావేశం అభిప్రాయపడింది. అనంతరం ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు, చిన్న, మధ్య తరహా వార్తాపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, జిల్లాలో ఒకేసారి జర్నలిస్టులపై నమోదు అవుతున్న కేసుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. కేసుల్లో ఉన్న జర్నలిస్టులకు తెలియకుండా, వేర్వేరు మార్గాల్లో జిల్లా యూనియన్ కూడా విచారణ చేసిందని చెప్పారు. పలాస-కాశిబుగ్గ జర్నలిస్టులపై నమోదు చేసిన కేసు పూర్తిగా సరైనది కాదని తెలిసినట్టు వెల్లడించారు. టెక్కలి జర్నలిస్టులపై మాధురి ఫిర్యాదులోనూ చేసిన ఆరోపణలు సరైనవి కావని అభిప్రాయపడ్డారు. ఇంటర్వ్యూలో ఇబ్బందికరమైన ప్రశ్నలు అడిగితే జవాబు చెప్పడం మానుకోవాలని, చెప్పిన తర్వాత కేసు పెట్టడం అన్యాయమని అన్నారు. జర్నలిస్టుల గురించి కూడా ఆయన మాట్లాడుతూ, చట్టానికి అందరూ సమానులేనని, ఈ విషయం జర్నలిస్టులు గుర్తెరిగి ప్రవర్తించాలని కోరారు. బలవంతపు వసూళ్లు, బ్లాక్ మెయిలింగ్, వ్యక్తిత్వాలను డామేజ్ చేసే తప్పుడు వార్తలు రాయడం వంటి ఆరోపణలు కొంతమంది జర్నలిస్టులపై వస్తున్నాయని, అటువంటి వారిని వెనకేసుకుని ఏపీయూడబ్ల్యూజే పోరాటం చేయలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా చాలా వెర్రి తలలు వేస్తుందని, చాలామంది జర్నలిస్టులు దీని మాయలో పడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తాజా వైఖరి, పిడి యాక్ట్ సవరణను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని కోరారు. అక్రమ కేసులుగా భావిస్తున్న వాటిపై ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చి, వాస్తవాలను వివరిస్తామన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకత్వానికి ఈ కేసుల గురించి సమాచారం అందించామని, ఎస్పీ స్థాయిలో న్యాయం జరుగుతుందన్న ఆశ ఉందని అన్నారు.

ఆర్గనైజింగ్ సెక్రటరీగా సనపల రమేష్...

సమావేశంలో సంస్థాగత వ్యవహారాల కూడా చర్చకు వచ్చాయి. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సనపల రమేష్ ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షుడు, కౌన్సిలర్ల ఎన్నికల కోసం జిల్లా రిటర్నింగ్ అధికారిగా సీనియర్ జర్నలిస్ట్ చింతాడ కృష్ణారావును సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. సమావేశం ప్రారంభంలో ఇటీవల మరణించిన జర్నలిస్ట్, సినీ కవి కులశేఖర్, యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షుడు పీపీ పంతులు, వీడియో జర్నలిస్ట్ గుణ కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ, వారి మరణం పట్ల సమావేశం సంతాపం ప్రకటించింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ ఈశ్వరరావు, సన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం వి మల్లేశ్వరరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెండి నరసింగరావు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, సామ్నా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగూరు శ్రీనివాస్, చిన్నారావు తదితరులు హాజరయ్యారు.

రైతు శ్రేయస్సు ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గొండు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని సింగుపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈ మండలంలోని రైతులు మరో మండలానికి వెళ్లి ధాన్యం విక్రయించుకోవాలని నిబంధనలు పెట్టారని తెలిపారు. దాంతో రైతులు అనేక ఇబ్బందులు పడేవారని సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి ధాన్యం విక్రయం చేసే పరిస్థితులు ఉండేవన్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా పాడి ప్రొక్యూర్ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. మొట్టమొదటిగా సింగుపురంలో ధాన్యం విక్రయ కేంద్రం ప్రారంభించం ఆనందంగా ఉందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 2014-19లో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టి రైతు ప్రభుత్వంగా నిలిచిందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల ఆలోచనలకు అనుగుణంగా 2024-29లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 40 వేల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ ప్రభుత్వం ధాన్యంకు మంచి ధర కల్పించి రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామన్నారు. కేంద్రంలో ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతీరోజూ 24 గంటల పాటు ప్రారంభించి ఉంచుతామని అన్నారు. ఈ అవకాశాలను రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డుమెంబర్లు, వ్యవసాయశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, కూటమి ప్రభుత్వ నేతలు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : రైతుల పండించే ప్రతి ధాన్యం గింజా రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని జొన్నవలస రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం నకు మద్దతు ధర అందించి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే నీటి వనరులు లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు రెండవ పంట వేసి నష్టపోవద్దన్నారు. ఆరుతడి పంటలు కొంత లాభదాయకమైనప్పటికీ రభి పంటలు వేయడం ద్వారా నీటి అవసరాలు ఉంటాయని అందుకని రెండో పంట వేసి నష్టపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతలు పరిశీలించేందుకు యంత్రాలను పరిశీలించారు. నాణ్యతలు తెలుసుకునే విధానాన్ని క్వాలిటీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ముందుగా బూర్జ మండలం వైకుంటపురంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో అందిం చిన చేప పిల్లలను రైతులకు అందించి చెరువులో విడిచిపెట్టారు. అలాగే ఉప్పిన వలస గ్రామంలో దాన్ని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్లో రైతుల ఎదుర్కొన్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా దోమపోటు కారణంగా ధాన్యంలో నాణ్యతలతో పాటు దిగుబడులు తగ్గాయని రైతులు వివరించారు. ప్రభుత్వం అందించే రాయితీ మందులతో వాటిని నివారించే చర్యలు ముందుగా చేపట్టి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండదని దోమపోటు తెలుసుకొనే సమయానికే సగం పంట నాశనమైనట్లు రైతులు తెలిపారు. పంట కోతదశకు వచ్చేంతవరకు యాజమాన్య పద్ధతులు పాటించాలని రవికుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ విశ్వ ప్రసాద్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఎమ్మార్వో ఎంపీడీవోలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మత్స్య పంట గిరిజనులకు ఎంతో ఉపయోగపడుతుంది

విశాలాంధ్ర - టెక్కలి : మత్స్య పంట గిరిజనులకు ఎంతో ఉపయో గకరం కలుగుతుందని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజు పాత్రో అన్నారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ సీతంపేట వారు ఆర్థిక సహకారముతో మండలంలోని పెద్ద భీంపురం, వంగర, సరియాపల్లి, జీడిపేట, సన్యాసిపేట, సవరసోల్లిగం, కండికిపేట గ్రామాలలో ఉన్న గిరిజన ప్రాంత మత్స్యకార రైతులకు చేపల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేప పిల్లలు పంపిణీ ద్వారా ఆ గ్రామాలలో ఉపాధితో పాటుగా సహజ వనరుల సద్వినియోగం చేసుకోవడం, పోషక విలువలు కలిగినటువంటి ఆహారం వారికే అందుబాటులోకి రావడానికి వీలవుతుందని, ఆర్థిక తోడ్పాటును అందించడంలో ఈ మధ్య పంట గిరిజనులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రత్యేక అధికారి, స్థానిక మత్స్య సహాయకులు బగాది. మధుసూదన్ రావు, సాగరమిత్రాలు క్రాంతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు బాసటగా వంద పడకల హాస్పిటల్ నిర్మాణం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండలం కొండ ములగాంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ తొలి సమావేశంలో చైర్మన్ హోదాలో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ఆరు మండలాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న హెల్త్ సెంటర్ ను 30 పడకల నుండి 100 పడకల హాస్పిటల్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ లో నూతన డైరెక్టర్లుగా కొండములగాం నకు చెందిన తెలుగుదేశం స్థానిక నాయకుడు డాక్టర్ దన్నాన స్వామి నాయుడు, జె ఆర్ పురం నకు చెందిన జనసేన జిల్లా సెక్రటరీ దన్నాన ఈశ్వరరావు (చిరంజీవి) ను నియమించారు. వారితో పాటు కన్వీనర్ గా హాస్పిటల్ సూపర్‌ండెంట్, గౌరవ పార్లమెంటు సభ్యులు, ఎంపీడీవో, ఈవో ఆర్ డి, మండల సమైక్య అధ్యక్షురాలు సభ్యులుగా ఉంటారు. ఈ కార్యక్రమంలో లంక శ్యామల రావు పిన్నింటి బానోజీ నాయుడు, లంక ప్రభాకర్ నాయుడు, పిసిని జగన్నాథం నాయుడు, వెలిచేటి సురేష్ కుమార్, దన్నాన సత్యం నాయుడు, ఎంపిటిసి మజ్జి వెంకటరమణ, జీరు గురునాథరెడ్డి, గొర్లె శ్రీహరి, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం.. జిల్లా ఉన్నతాధికారుల ఆకస్మిక సందర్శన

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని వైద్యాధికారి డా. శ్రీనాథ్ అన్నారు. జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వివిధ అంశాల మీద ఆరా తీశారు. డా. వెంకట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ మరియు అప్పలనాయుడు ఆర్ బి ఎస్ కె మేనేజర్ సంతోష్ డేటా ఎంట్రీ ఆపరేటర్ అప్పారావు గారు ఎన్సిడిసిడి కోఆర్డినేటర్ మండల విద్యాశాఖ అధికారి వారు, డా.సుమ ప్రియ, వైద్యాధికారి, డా .నల్లి రవికుమార్ ఆరోగ్య విస్తరణ అధికారి, ప్రధానోపాధ్యాయులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమక్షంలో ప్రత్యేక సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల ఎత్తు, బరువు, ఛాతి చుట్టు కొలత, తల చుట్టుకొలత, శ్వాస తీసుకోకముందు శ్వాస తీసుకున్న తర్వాత ఛాతీ విలువలు, ఇతర వ్యాధుల పట్ల పూర్తిస్థాయి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. తదుపరి పాఠశాలలో గల విద్యార్థుల హిమో గ్లోబిన్ స్థాయిలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ఆన్లైన్ చేయు విధానం గురించి డా. వెంకట్ గారు ప్రత్యేకమైన సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరు పట్ల పూర్తిస్థాయి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటువంటి పారదర్శకమైన పనితీరు ఇతర పిహెచ్సి లకు ఆదర్శమని ఇందు మూలంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు, కేంద్ర గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్. శంకరరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా గ్రంథాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులను పరిశీలించి, సక్రమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠకులతో మాట్లాడుతూ పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ తనిఖీలలో గ్రంథాలయ అధికారిని బి.రూపవతి, పాఠకులు, గ్రంథాలయ సహాయకరాలు అమ్మనమ్మ తదితరులు ఉన్నారు.

జగన్‌ను కలిసిన నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ

విశాలాంధ్ర - ఆమదాలవలస : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని గురువారం ఆముదాలవలస నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ నియోజకవర్గ ఎంపీపీ జడ్పిటిసిలు, నాయకులతో కలిసి ఆముదాలవలస పరిస్థితులను అధినేతకు వివరించారు. కలసికట్టుగా పనిచేస్తే ఫలితాలు సాధించవచ్చని అధినేత భరోసా ఇచ్చినట్లు రవికుమార్ వివరించారు. మండల ప్రతినిధులను నాయకులను రవికుమార్ పరిచయం చేసి వారి ద్వారా ఆయా మండలాల సమస్యలను వివరించారు. సరుబుజ్జిలి జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, పొందూరు జడ్పిటిసి ఎల్ కాంతారావు, బూర్జ మండలాధ్యక్షులు ప్రతినిధి కే నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు తదితరులు వారి వారి ప్రాంతాల సమస్యలను వివరించారు. కలిసి పని చేయండి అందరికీ మంచి జరుగుతుంది అని అధినేత హామీ ఇచ్చారని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కవిటి : ఉపాధ్యాయుల ఏపీజీఎస్ఐకి సంబంధించిన రావాల్సిన మొత్తలను సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని ఏపీటీఎస్ జిల్లా అధ్యక్షులు బల్లెడ రవి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోగల రామయ్యాపుట్టుగ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోకు కలసి వినతి పత్రం అందజేశారు. విప్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 20వ విద్యా వైజ్ఞానిక రాష్ట్ర సభలలో విడుదల చేసిన సావనీరును ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బల్లెడ రవి ఎమ్మెల్యే అశోక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏపీ జిఎల్ఐకి సంబంధించి రావలసిన మొత్తాలను సర్దుబాటు చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన వివిధ పెండింగ్ బకాయిలు కు నిధులు విడుదల చేయుటకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు బల్ల ధర్మారావు, గుడియా వంశీ, ఏపిటిఎఫ్ ప్రతినిధులు శ్రీరామమూర్తి బిసాయి, కొత్తపల్లి రంగా రావు, శమల్ల రాజబాబు, మొర్రి గోపి, హిమ కుమార్, ప్రకాష్, భార్గవ్, లమ్మత మురళి, రవి పాల్గొన్నారు.

పరిశ్రమలతో సమాజాభివృద్ధి..ఘనంగా ఎన్‌పిసిఎల్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : పరిశ్రమల ఏర్పాటుతో సమాజాభివృద్ధి సాధ్యమని ఎన్‌పిసిఎల్ ఉపాధ్యక్షుడు కె.శేషగిరిరావు అన్నారు. మండలంలోని ఎన్‌పిసిఎల్ (అరిణాం అక్కివలస)లో పరిశ్రమ వ్యవస్థాపకులు దివంగత కేవీకే రాజు జయంతి సందర్భంగా గురువారం వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన కేవీకే రాజు ఆశయ సాధనకు అనుగుణంగా సిబ్బంది ముందుకుసాగాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఉద్వాతక రంగంలో ముందంజకు సంఘటితంగా పనిచేయాలన్నారు. పరిశ్రమలో కోట్లాది రూపాయలు వెచ్చించి అత్యాధునిక పరికరాలతో భద్రతా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. హెచ్పీడీ హెడ్ కె.శ్యావ ప్రసాద్. ఎన్విరాన్మెంటు హెడ్ చిన్నదురై తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పదోతరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీలో ఉత్తమ ఫలితాలు సాధించిన పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు ప్రోత్సాహకాలను అందజేశారు. పరిశ్రమలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సిబ్బందిని సత్కరిం చారు. తొలుత దివంగత కేవీకే రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు సిబ్బంది నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని ఒకరు మృతి...ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర - ఆమదాలవలస : శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్తున్న ఆర్టీసీ అద్దె బస్సు అటు నుంచి ఎదురుగా మోటార్ సైకిల్ పై వస్తున్న ఇరువురు వ్యక్తులు మా పురం దారి సెయింట్ ఆన్స్ స్కూల్ కూడలి సి.ఎస్.పి రోడ్ పై ఢీకొనడంతో బైక్ పై వస్తున్న ఊయక చంద్రశేఖర్ (30) తలకు బలమైన గాయం తగలడంతో ప్రమాద స్థలిలో మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న కూర్మి నాయుడు కు బలమైన గాయాలు తగలడంతో108 సహాయం తో శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మాన్యం జిల్లా వీరఘట్టం మండలం జె గోపాలపురానికి చెందిన ఇరువురు మోటారు సైకిల్ పై పాలకొండ నుండి శ్రీకాకుళం వైపు వస్తుండగా తిమ్మపురం సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది. మృతుడు పైప్ లైన్ కూలీ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తు న్నారు. చంద్రశేఖర్ కు ఇంకా వివాహం జరగలేదు. విషయం తెలుసుకున్న ఆమదాలవలస ఎస్సై వెంకటేష్ బూర్జ ఎస్ ఐ సిబ్బంది తో అక్కడ కి చేరుకొని క్షతగాత్రుడిని శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఘటనాస్థలికి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచి పోవడంతో వెంటనే ఉన్న వాటిని తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చేసారు.ఈ విషయాన్ని వారి కుటుం బ సభ్యులకు తెలియజేసారు. మృతదేహాన్ని పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సరోజన ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులు శిక్షణలు ప్రాణాలు హరిస్తున్న ట్రైనింగులు

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి రమణమూర్తి

విశాలాంధ్ర - పోలాకి : ఉపాధ్యాయులకు ట్రైనింగులు ప్రాణాంతకంగా మారుతున్నాయని వీటిని తక్షణము నిలిపివేయాలని జిల్లా ఎస్టియు అధ్యక్షులు ఎస్వి రమణమూర్తి డిమాండ్ చేశారు. వసతుల్లో వందలాది మంది ఉపాధ్యాయులను కిక్కిరిసి శిక్షణ ఇవ్వటంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుచున్న ఈ శిక్షణలపై ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళన పై విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా శిక్షణలో కొనసాగించటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలంలో జరుగుతున్న శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ మేరకు ఆయన ఉపాధ్యాయులను సమైక్యపరిచే శిక్షణా తరగతుల నిర్వహణపై ఉపాధ్యాయులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. విజయనగరం జిల్లా లో జరుగుచున్న లీడర్షిప్ సెంటర్లలో శిక్షణ పొందుతున్న మన్యం జిల్లా నులకజోడులో రెసిడెన్సియల్ ట్రైనింగ్ సెంటర్లో మన్యం జిల్లాకు చెందిన నులకజోడు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాసరావు తీవ్ర ఒత్తిడితో గుండె పోటుతో మరణించారు. ఈ మేరకు జరుగుచున్న ట్రైనింగులు తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీసం సౌకర్యం లేని సెంటర్లలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయటం విద్యాశాఖ నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి వి.తమ్మినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు, జి. శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వినూత్న నైపుణ్యాలతో ఉజ్వల భవిత : వీసీ రజిని

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : విద్యార్థులు వినూత్న నైపుణ్యాలను ప్రదర్శిస్తేనే ఉజ్వల భవిత పొందవచ్చని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. ఎస్ జీబీఎస్ ఉన్నతి (బెంగుళూర్), ఏపీఎస్ఎస్ సీతో కలిసి వర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్మెంటు సెల్ ఆధ్వర్యంలో ఎంబీఏ, ఎంసీఏ, ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ కోర్సు విద్యార్థులకు నెల రోజుల పాటు నిర్వహించిన నైపుణ్య శిక్షణా తరగతుల ముగింపు సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. ఉన్నతి ఫౌండేషన్ ప్రతినిధులు బి.రంజిత్ కుమార్, ఎస్.ఈశ్వరరావులు మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పట్టు, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనూరాధ, ఏపీఎస్ఎస్ఈసీ ప్రతినిధి శ్రీవాణి, కె. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలపై సర్వే

విశాలాంధ్ర - శ్రీకాకుళం : నేటి (ఈ నెల 29) నుండి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై సర్వే ప్రారంభమవుతుందని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జె. ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలపై నవంబరు 29 నుండి ప్రారంభించి వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటి వరకు ఈ సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సర్వే కోసం ఎం.ఎస్. ఎం.ఈ సర్వే, సపోర్ట్ అనే ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించడమైనదని, గ్రామ, వార్డ్ సచివాలయాల ఉద్యోగులు ఈ సర్వే నిర్వహించుచున్నట్లు స్పష్టం చేశారు.ఈ సర్వే వల్ల వివిధ రకాల ప్రోత్సాహకాలు పొందేందుకు అన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అర్హత లభిస్తుందని, సర్వే కోసం జిల్లాలో ఉన్నటు వంటి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు యాజమాన్యం సహకరించవలసిందిగా ఆయన కోరారు.

బాల్య వివాహాలును నిర్మూలన చేయండి

విశాలాంధ్ర - హిరమండలం : తోటి ప్రజలందరూ బాల్య వివాహ లను నిర్మూలన చేయాలని హిర మండలం సెక్టర్ అంగన్వాడీ సూపర్ వైజర్ కె సుధావాణి పిలుపు నిచ్చారు. గురువారం శుభ లయ గ్రామం లో హిరమండలం అంగన్వాడీ కార్యకర్తలసెక్టర్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు అంతా బాల్య వివాహ లను ప్రజలు అందరూ నిర్మూలించాలని కోరారు,. అమ్మాయిలు కు 18 సంత్సరాలు, అబ్బాయిలకు 21 సంత్సరాలు వయస్సు నిండిన తరువాత మాత్రమే వివాహము చేయాలని కోరారు. అంగన్వాడీ సెంటర్ లలో పిల్లలు కు, గర్భిణీ స్త్రీ లకు, బాలింత లకు పౌష్టి కాహారం అందిస్తూ న్నామని వినియోగించుకోవాలని కోరారు. బాల్య వివాహాలు నిర్మూలన పై ప్రజలు చైతన్యం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో 23 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వదేశీ మత్స్యకారులకు అవగాహన

విశాలాంధ్ర - కవిటి : మత్స్య సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సమాఖ్యలుగా ఏర్పాటుకు అవగాహన సమావేశం కవిటి బెహరా వీధిలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వదేశీ మత్స్యకారుల అభివృద్ధికి పలు సూచనలు చేశారు.శ్రీ జగన్నాథ మత్స్యకార సహకార సంఘం ఎఫ్ ఎఫ్ పి ఓ(రైతు మత్స్య ఉత్పత్తిదారుల సమాఖ్య) ను ఏర్పాటు చేసి సొసైటీ సభ్యులును అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకుడు చిట్టిన్నాయుడు, ఎఫ్టిఎ రవికుమార్, వి ఎఫ్ ఏ లు, ఫీల్డ్ మాన్, సాగరమిత్రలు, స్వదేశీ మత్స్యకారులు పాల్గొన్నారు.

పెనుబర్తిలో నిధుల దుర్వినియోగంపై డీఎల్పీవో విచారణ

విశాలాంధ్ర - పొందూరు : పెనుబర్తి పంచాయతీలో ఖాతాలో నిధుల దుర్వినియోగం, అభివృద్ధి పనులలో జరిగిన అవకతవకలపై టీడీపీ వర్గానికి చెందిన పంచాయతీ వార్డుమెంబర్లు ఇచ్చిన పిర్యాదు మేరకు శ్రీకాకుళం డిఎల్పీవో ఐ. వెంకటరమణ గురువారం 'పెనుబర్తిలో విచారణ చేపట్టారు. ఈ నెల 23వ తేదీన గ్రామపంచాయతీ సమావేశంలో నిధుల దుర్వినియోగం వార్డుసభ్యుల దృష్టికి రావడంతో వార్డుసభ్యులు జిల్లాకలెక్టర్కు గ్రీవెన్స్లో పిర్యాదుచేసారు. దీనిపై విచారణకు జిల్లా కలెక్టర్ డిపీవోకు ఆదేశించారు. డీపీవో ఆదేశాల మేరకు డిఎల్పీవో ఈవోఆర్డి పి. సింహాచలం పిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. పంచాయతీ నిభంధనలకు విరుద్ధంగా కార్యదర్శికి సమాచారంలేకుండా గత ఏడాది సెప్టెంబర్ 20న సర్పంచ్ టి.ఝాన్సీ పంచాయతీ ఖాతానుంచి చెక్కుద్వారా రూ. 1లక్ష డ్రాచేస్తారు. దీనిపై విచారణ చేపట్టిన డిఎల్పీవో నిధులు తీసినట్లు నిర్ధారణ చేశారు. అప్పటి కార్యదర్శి శ్రీనివాసరావును పోనులో ప్రశ్నించారు. నిధులు డ్రాచేసినట్లు తెలిసిన ప్పటికీ లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రెండవ పిర్యాదుమేరకు అల్మాజీపేటలో రోడ్డుపనులు చేసిన బాణాన శేషగిరినాయుడుకు బదులు గా వెండరకోడ్ పద్దతిలో తమ్మినేని మురళీకి రెండవబిల్లు చెల్లించినట్లు నిర్ధారణ చేసారు. ఈ తప్పిదంలో ఎంపీడీవో, ఏపీవో పాత్ర ఉందని ఫిర్యాదుమేరకు విచారణ జరిపారు. ఈమేరకు గత ఎంపీడీవో కార్యాలయం ఏవో మురళీకృష్ణను పోనులో ప్రశ్నించగా వెండర్కోడ్ అప్లోడ్ చేసింది గత ఎంపీడీవో హరిహరరావని తెలిపారు. అల్మాజీపేటలో జరగని పనులకు, పారిశుద్ధ్యపనులకు తమకు తెలియకుండా ఫోర్టరీ సంతకాలతో రూ. 3.60 లక్షలు డ్రాచేసేందుకు ప్రయత్నించినట్లు మూడవ పిర్యాదు చేసారు. పనికి సంభం దించి పంచాయతీ కార్యదర్శి 100 స్టాంపై అగ్రిమెంటు ఇచ్చినట్లు చూపించడంతో నాటి కార్యదర్శి కేశవరావుకు పోనులో ప్రశ్నించగా అగ్రిమెంటు ఇచ్చే అధికారం తనకు లేదని తన సంతకం ఫోర్జరీ చేస్తారని తెలపడంతో దీనిపైనా విచారణ చేపట్టారు. మూడు షిర్యాదులపై విచారణ చేపట్టిన డిఎల్పీవో సంభందిత బాధ్యులపై చర్యలకు అధికారులకు నివేదిక సమర్పి స్తానని తెలిపారు. ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి జనార్ధనరావు, వార్డు సభ్యులు కూన సత్యనారాయణ, బాణాన శ్రీహరి, పి. దర్మారావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకార అవసరం

జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకార అవసరం, బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన తప్పనిసరి జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు తెలిపారు. గురువారం జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత దేశం, రాష్ట్ర, జిల్లా గా మొదటి స్థానంలో నిలవాలన్నారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలు ప్రతీ ఒక్కరికి తెలియజేయాలన్నారు. బాల్య వివాహాల నుండి రక్షణ కల్పించడానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ తీవ్ర కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాల్య వివాహ ముక్త్ భారత్ లక్ష్యం అన్నారు. పిల్లలు ఎదగడానికి, వృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణం అవసరమన్నారు.కార్యక్రమంలో బుచ్చ రమణమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తనకు 14 సంవత్సరాల వయస్సులో వివాహం చేశారని, సదరు విషయం సమగ్ర బాలల పరిరక్షణ విభాగం, శ్రీకాకుళం వారికీ తెలిసి తన తల్లిదండ్రులకు పలుమార్లు కౌన్సిలింగ్ నిర్వహించి వివాహంను రద్దు చేయించారని, ప్రస్తుతం బి.టెక్ చదువు పూర్తీ చేసుకొని, ఐటి సొల్యూషన్ కంపెనీ, హైదరాబాద్ లో జాబ్ చేస్తూ, మరెంతో మంది బాలికలకు తన అనుభవాలను పంచుకుంటూ, బాల్యవివాహాలు నిర్మూలనకు తనవంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నానన్నారు. ఈ అవగాహనా సదస్సులో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి శాంతిశ్రీ, బ్రేడ్స్ సంస్థ సింహాచలం, జిల్లా బాలల హక్కుల పరిరక్షణా వేదిక అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ చేపడుతున్న కార్యక్రమాలు వివరిస్తూ పూర్తి స్థాయి అమలుకు పలు సూచనలు అందజేశారు. ఈ అవగాహనా కార్యక్రమంలో, జి. ఇందిరా ప్రసాద్, బాలల సంరక్షణ కమిటీ మెంబర్ ఎం.గనేష్బుడు పలువురు న్యాయవాదులు, న్యాయ శాఖ సిబ్బంది తదితరులు హాజరైయారు.

పీజీ ప్రవేశానికి అనుమతించిన ప్రభుత్వం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ పి.జి కళాశాలలో ఎం.ఎస్సీ కంప్యూటర్ సైన్స్, ఎం.ఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ నందు ప్రవేశాలకు అను మతులు మంజూరు అయ్యాయని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో పరిమితంగా ఖాళీగా ఉన్న పి.జి సీట్లు భర్తీ కొరకు స్పాట్ అడ్మిషన్లుకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. అడ్మిషన్లు కోరువారు పి.జి సెట్ నందు క్వాలిఫై కాకున్నా, వ్రాయకున్నా వారు కూడా అడ్మిషన్లుకు అర్హులని అన్నారు. అడ్మిషన్లుకు ధరఖాస్తు చేసుకొన విద్యార్థులు ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ ధృవపత్రాలు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, కుల, టి.సి, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెం-99593 54565కు సంప్రదించాలని కోరారు.

నూర్పు మిషన్ బోల్తా పడి ఇద్దరకి గాయాలు

విశాలాంధ్ర - టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక సుదర్శన్ థియేటర్ సమీపం లో బుధవారం ఓ నూర్పు మిల్లు మిషన్ ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నందిగాం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కంచరాన రాము అనే వ్యక్తి తలకు బలమైన గాయం అవ్వగా, టెక్కలి చేరి వీధికి చెందిన డొంకాన శంకరరావు అనే వ్యక్తికి నడుము భాగంలో దెబ్బలు తగిలాయి.

కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు రోజులు పాటు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయనే అంచనాల నేపథ్యంలో యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ప్రతీ మండల కేంద్రంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గురువారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టరేట్ కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 08942-240557 ఏర్పాటు చేసినట్లు అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూంలు సిద్ధం చేసినట్లు వివరించారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరచుకోవాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ను లేదా సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

మద్యం అక్రమంగా అమ్ముతున్న ఏడుగురిపై కేసులు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్న వ్యాపారులపై గురువారం తహశీల్దార్, టి.సత్యన్నారాయణ బైండోవర్ కేసులు నమోదు చేశారు. స్థానిక ఎక్సైజ్ సి.ఐ, ఎస్.వి.ఆర్.మూర్తి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారు. వారందరినీ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్, సత్యన్నారాయణ ఎదుట హాజరు పరిచారు. వీరందరితో మాట్లాడుతూ మరోసారి అక్రమంగా మద్యం అమ్మిన ఎడల రూ.1లక్ష జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులు జ్యోతీరావు పూలే

విశాలాంధ్ర - శ్రీకాకుళం : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులని జ్యోతీరావు పూలే అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతీరావు పూలే పార్క్ లో ఉన్న జ్యోతీరావు పూలే విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతీరావు పూలే బడుగు బలహీన వర్గాల వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. పార్కులోను, పార్కు ప్రక్కలో ఉన్న సమస్యలను బిసి సంఘం నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం నుండి, మున్సిపల్ కార్పొరేషన్ నుండి తీసుకోవలసిన చర్యలుపై ఆయన పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ, బిసి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పలాస : అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబా పూలే అని మాజీ మంత్రి డా. అప్పలరాజు అన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావ్ గోవిందరావు పూలే (11 ఏప్రిల్ 1827 - 28 నవంబర్ 1890), జ్యోతిబా పూలే అని కూడా పిలుస్తారని, ఒక భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు మహారాష్ట్రకు చెందిన రచయిత అని గుర్తు చేశారు.అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు,అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషితో సహా అనేక రంగాలకు ఆయన కృషి విస్తరించిందన్నారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే దేశంలో స్త్రీల విద్యకు మార్గదర్శకురాలని, పూలే తన మొదటి బాలికల పాఠశాలను 1848లో పూణేలో తాత్యాసాహెబ్ భిడే నివాసం భిడేవాడలో ప్రారంభించారని తెలిపారు. పూలే తన అనుచరులతో కలిసి సత్యశోధక్ సమాజ్ (సత్యశోధకుల సంఘం)ను స్థాపించి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసారని అన్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తిత్వం గల పూలే ఆశయాలను అందరు కొనసాగించాలని కోరారు.

కొత్తూరు : అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి ... కార్యక్రమం. కొత్తూరు లో ఘనంగా జరిగింది ఏస్.సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కొత్తూరు మండలశాఖ అధ్వర్యంలో నిర్వహించారు ఈకార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి హెచ్చి.ఎం ప్రమీల రిటైర్డ్ యం ఇ ఒ బొడ్డేపల్లి శ్రీనివాసరావు,లు పూలమాల వేసి నివాళులర్పించారు ఈసందర్భంగా బొడ్డేపల్లి కృష్ణా రావు పూలే పోరాటాలు, త్యాగాలు, వివరించారు కార్యక్రమంలో వడమ శ్రీనివాసరావు, బొడ్డేపల్లి రామక్రిష్ణ,జమ్మయ్య మాష్టారు, పోలయ్య, ఎండు నాయుడు, సూరిబాబు, నేతాజీ నగర్ అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సోంపేట : దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఉద్ధరిస్తూ వారిని సామాజికంగా మరింత ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి చేసిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వక్తలు పేర్కొన్నారు. బిసీ సంఘాల నాయకుడు బీన ఢిల్లీరావు ఆధ్వర్యంలో సోంపేటలో గురువారం పూలే వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే వంటి మహానుభావుల కృషి వలన బడుగు, బలహీన వర్గాలకు చెందిన అనేక జాతులు చైతన్యంతో కొంత మేరకు అభివృద్ధి చెందాయని అన్నారు. ఇటువంటి నాయకులు దేశానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజ ఉద్ధరణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ట హేమసుందర్, బీన హరి, వడ్డి మురళీ, జె.వెంకట్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జైభీం సేన ఆధ్వర్యంలో

జైభీం సేన ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ నగిరి మోహనరావు మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆహర్నిశలు శ్రమించిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బుస్క ఈశ్వరరావు, నూతలపాటి బాబూరావు, ప్రకాశరావు, శ్రీను, తలసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూని వర్సిటీలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావుపూలే చిత్ర ఫటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మాట్లాడ తూ జ్యోతిరావుపూలే మహిళల విద్యకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక విప్లవ చైతన్యానికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అనూరాధ, లా కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ వై.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలో స్థానిక ఆదిత్య కల్యాణ మండపంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను వైసిపి టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేరాడ. తిలక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన

నివాళులు అర్పించారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శ ప్రాయుడని, వెనుకబడిన మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరవలేనివని ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హిరమండలం : సంఘసంస్కర్త, కుల వివక్ష పై పోరాడిన యోదుడు వెనుక బడిన వర్గాల సంక్షేమ ము కోసం కృషి చేసిన మహా నీయులు మహాత్మా జ్యో తీ బా పూలే నని మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జె సి ఎస్ మండలకన్వీనర్ అంద వరం వెంకట్ సురేష్, హిరమండలం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేవుదల సుందరమ్మలు అన్నారు, గురువారం హిరమండలంలోని ఎవి సురేష్ షాప్ వద్ద పాత పట్నం నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచనలు మేరకు 134వ మహాత్మా జ్యోతీ బా పూలే వర్ధంతి కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లోవార్డు సభ్యులు టి మాధవ్ రెడ్డి, డి పోలయ్య, మోడీ రామారావు పాల్గొన్నారు.

కరాటీలో కీర్తన ప్రతిభ

విశాలాంధ్ర - పొందూరు : విశాఖ పట్నంలో ఇటీవల జరిగిన ఇంటర్ స్టేట్ కరాటీ చాంపియన్షిప్ పోటీలలో పొందూరు మండ లం రాపాక గ్రామానికి చెందిన ఎచ్చెర్ల కీర్తన తన ప్రతిభను కనబరిచింది. బాలికల డివిజన్ వైట్బెల్ట్ క్యాటగిరిలో కీర్తన బ్రాంజ్ మెడల్ను సాధించింది. విద్యార్థిని కీర్తన స్థానిక ప్రాథమి కోన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నది. ఈ సందర్భంగా విద్యార్థినికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.